అరుగుమీద కూర్చుని రోడ్డమ్మట యెవరినీ వెళ్ళనివ్వడు. ఎంతటిజమీందారైనా, అధికారైనా వాడు తిటే బూతులు పడవలసిందే. ఎవరేనా వెళ్లి "అవధాన్లుగారూ, మీవాడు చూడండీ" అంటే

"ఏదో బాబూ చిన్నతనంనుంచీ అలవాటైంది. మా యింట్లో వాళ్ళనీ తిడతాడు. చిన్నతనం కాదండీ" అని ఆ పెద్దమనిషి సమాధానం.

ఒకరోజున మా భావమరిది వెళుతూంటే అతనికీ తగిలాయి, అవధాన్లుగారిబ్బాయి చేత ఆశీర్వచనాలు. అతని వొళ్లుమండిపోయింది. కుర్రాడిని చెయ్యిచేసుకుంటే బాగుండదనుకున్నాడు. తిన్నగా యింటికొచ్చినా Walking stick తీసి మా చిట్టికిచ్చి అవధాన్లుగారి కొడుకుని చచ్చేలాకొట్టి పరుగెత్తుకురమ్మన్నాడు. మేనమామకంటె రెండాకులెక్కువ చదువుకున్న వాడు మావాడు. అవధాన్లుకొడుకుని చచ్చేలా కొట్టి అరుగుమీదనుంచి తోచేశాడు. ఆకుర్రాడిమూతి బద్దలయి నెత్తురుకారటం ప్రారంభించింది. అవధాన్లొచ్చేలోపున చిట్టి మా యింటికి పరుగెత్తుకొచ్చేశాడు.

ఏమీ యెరగనట్టు మా భావమరిది కాలుమీద కాలువేసుకుని బీడీకాలుస్తున్నాడు. కొడుకుని వెంటేసుకుని అవధాన్లొచ్చాడు. అతన్ని చూచి మావాడు "ఓహో అవధాన్లుగారా దయచెయ్యండి" అని లోపలికివెళ్లి కుర్చీఒకటి తెచ్చివేశాడు. అవధాన్లు కూర్చోలేదు.

"చూడండి మీ మేనల్లుడు మావాడిని, చేతికర్రతో కొట్టి అరుగుమీదనుంచి తోచేశాడు" అన్నాడు.

"అదేనండీ చచ్చిపోతున్నాం. ఇవాళ కాదూ, అలాగే ఆ చేతికర్రతో వాళ్ళమ్మని చచ్చేలా కొట్టాడు. చిన్నప్పట్నుంచీ దిక్కుమాలలవాటైపోయింది. పైగా ఆకర్ర వకటును" అని సమాధానం చెప్పాడు. అతి serious గా, ముక్కులోంచి బీడీపొగ వొదుల్తూను.

అవధాన్లు మొహంమీద కత్తేస్తే నెత్తురు చుక్కలేదు. తిరిగి మాట్లాడకుండా యింటికి పోయాడు. ఆదెబ్బతోటి అవధాన్లుకొడుకు అరుగుమీద కూర్చుని అందరినీ తిట్టడం మానేశాడు. ఇంతటి మహోపకారంచేశ్ని మా భావమరిదిని పొగుడుతూ నన్ను thank చెయ్యటం మొదలెట్టారు మావీధినున్న ప్లీడర్లూ, డాక్టర్లూ మొదలైనవాళ్లు.

—పి. వి. సత్యనారాయణమూర్తిరాజు.

---

## "ఎందుకునవ్వుతారు నన్ను చూస్తే"

నేనంటే అందరు నవ్వుతారు కారణం తెలియదు. పైపెచ్చునన్ను "రామం అని మూడక్షరాల పేరుతో పిలుస్తారు వీళ్ళదుంపతెగ. అసలేనా పేరు సాక్షాత్తు ఆభగవంతుని పేరైనా, శ్రీరామచంద్రమూర్తి. ఇంతపేరు ఉండగా చటుక్కున పదివుంది పెద్దాళ్ళలోఉంటే రామమూ! అని పిలచేటప్పటికి చాలా! కోపంవస్తుంది కాని దొరకరు. నేను వేదశాస్త్రపురాణేతిహాసాలు పూర్తిగా చదివేశాను నేనింత పండితుడని తెలియక, ఏవో రెండు ? ఇంగ్లీషుముక్కలు

చదువుకొని నాయెదుట పేల్తారు కుర్రకుంకలు. "హల్లో రామం ఏమిటా సొనుగుకొనే" దని ఒక up-to-date స్టూడెంటు వచ్చాడు నవ్వుతూ తనస్నేహం బృందతో. "ఆలాగునఎందు కోయిపిరగబడి నవ్వుచున్నావు"అన్నాను. అబ్బే మీపాగ్యన్ని చూస్తే మాకు నవ్వొస్తుందండీ. మీరు రేపటిదినమున దయచేస్తారు కాబోలు కాకినాడ. మీపాగ్యన్ని, మీతీవి, చూస్తే నవ్వుతారులెండి అక్కడవారు" అన్నాడాస్టూడెంటు.

"ఓహో! మీవలె ఆఎగదువ్వడం క్రాపు ఆబొట్టులేని మొఖము ఆనోటిలో వేళ్లాడుచున్న సిగరెట్టు ఆకత్తిరింపు మీసాలు ఆపొట్టికోటు ఆపొడుగు షరాయి, ఆజోళ్ళు అచ్చొక్రైస్తవునివలె ఉండవలెనా అన్నాను. Yes I am the second Othello అని మీకు తెలియదా శాస్త్రిల్లుగారు అన్నాడు ఆస్టూడెంటు. ఆహా ఈ ప్రపంచకమందు రెండువిధముల మనుష్యులున్నారా! మాబోటి పూర్వాచార పరాయణులనుచూస్తే ఈకాలపు కుఱ్ఱకుంకలు నవ్వుతారుగా, ఈకాలపు పిల్లలతో మాట్లాడకుండ ఉండుటయే మంచిదనుకొన్నాను. రేపటి ఉదయమున కాకినాడ వెళ్ళి మాఅమ్మాయిని తీసుకురావాలని, మాఆవిడ చెప్పింది. మాపెద్దపిల్లాడు సమయానికి వెళ్ళిపోయాడు రాజమండ్రి. నేను పుట్టింది మొదలు ఎప్పుడు, పట్నవాసాలు వెళ్ళలేదు. నేనేమైన అడిగినట్లయితే నవ్వుతారేమో అని భయ మేయుచున్నది. కాని వెళ్ళకతప్పదు.

మర్నాడు ఉదయాన్నే లేచి రామచంద్రపురం చేరుకున్నాను మనయెడ్ల బండిమీద. ఆగ్రామము చాలా అందంగా ఉన్నదండీ! ఏంచెప్పనూ ఆరాజబాటలు, ఆమేడలు, ఆదుకాణాలు, చూచే టప్పటికి నేను ఎక్కడనున్నానో నాకే తెలిసిందికాదండి. అంతలో నాకుచాలా ఆకలి వేసింది ఏమైనా కొనుక్కో వలెనని బుద్ధి పుట్టింది. కాని అప్పూరులో మాఊర్లోఉన్నటువంటి దుకాణాలు కనబడుటలేదు. ఇంతలో ఎవరోపిల్లాడు వెళ్ళుతూ ఉంటె పిలచాను. పాపం మాటతీయలేక వచ్చాడు "నాయనా! పెసరొట్లదుకాణాలు ఎక్కడున్నవో చూపుమునాయనా" అన్నాను. వీడిబొడ్డుపాక్కా! నామాట వినేటప్పటికి నారదుడుల్లాగ నవ్వడం మొదలు పెట్టాడు. నాకుకోపము హెచ్చి ఏమయ్యా దుకాణంచూపమంటే ఆలా విరగబడి నవ్వుచున్నావు నీకున్న అందం నాకు లేదనా!" అనేటప్పటికి Nonsence ఎదురుగా అయ్యర్ కాఫీహోటల్ ఉండగా అట్లా అడుగు చున్నావు ఏమయ్యా! పల్లెటూరు బచ్చురాంలాగ అన్నాడు చటుక్కున ఆపిల్లాడు ఆమాటలు వినగానే ఎక్కడలేని కోపమువచ్చింది ఏమిచేయుటకు వీలులేక ఊరుకున్నాను. ఏలాగో ఆహోటల్కు వెళ్ళాను. వదిలించారు రెండణాలుడబ్బులు ఇక ఎప్పుడు కొనుక్కోకూడదు పట్నవాసాల్లో అని రెండుచెంపలు గట్టిగా వాయించుకొని వాడిని వీడిని అడుగుతూ చేరుకున్నాను రామచంద్రపురం రైలుస్టేషన్కు ఆరైలుబండి ఏలాగు ఉంటుందో ఏలాగు ఎక్కడమో అసలే తెలియదండి. ఇంతలో గంట గణగణ వాయించాడు ఒకాయన. ఆగంటలు వినగానే కంగారు పుట్టిందండి ఏంచేశంటారా! ఇది రైలుస్టేషనా లేక పిల్లలు చదువుకొన్నబడాఅనుకున్నాను. నాఅనుమానమునకు సరిపోయినట్లు బళ్ళో కుర్చీలు బెంచీలు ఉన్నట్లు అక్కడకూడాఉన్నాయి. అక్కడో కాయనకూర్చున్నాడు కుర్చీలో. అతని దగ్గరకు వెళ్ళేటప్పటికి "ఏమండీ పంతులుగారూ! కొన్నారా టిక్కెట్లు"న్నా

డాయన. మరింత కంగారు పుట్టింది ఆమాటలు
వినిన తోడనే. నాకంగారుకు కొంత ధైర్యం
చెప్పి " ఏమండీ ఇది నాటకమూ డేస్తలమా లేక
పిల్లలు చదువుకొన్న బడా అన్నాను. నామా
టలువిన వినగానే, నవ్వుతూ ఏమయ్యా అలా
అడుగుచున్నావు పళ్లెటూరు రైతువలె. స్టేష
నని తెలి కుదా అన్నాడు ఆయన. కోపము
వచ్చింది. ఇది సమయము కాదనుకొని, కిటికీదగ్గ
రకు వెళ్ళి ఏమండోయి, మాఅమ్మాయిగారి
మాన్కి టిక్కెట్టు ఇవ్వరాఅని అరచాను ఏవూ
రయ్యా టిక్కెట్టూ.. అని మూడుసార్లు గద్దిం
చాడు. ఆటిక్కెట్లు అమ్మేఆయన. ఆతని విసుర్లు
దల చూచి మాఅమ్మాయి ఊరు మరచిపో
యాను. కేకలు మాత్రం కురిపించేస్తున్నాడు
వర్షాలువలె టిక్కెట్లు అమ్మేఆయన. " ఉండవ
య్యా బాబు జ్ఞాపకం రావడం లేదు. రెండునిమి
షాలు వ్యవదివ్వండి ఆలోచించి చెప్తాను మాఅ
మ్మాయి ఊరు అన్నాను నేను. అట్లయిన రెం
డునిమిషాలుకాదు ఈరోజుఅంతా ఉండవయ్యా
అన్నాడు దుర్వాసునివలె. " ఇంతలో ఒకఆయ
నవచ్చి టిక్కెట్టుయివ్వండి కాకినాడకుఅన్నాడు
ఆమాట వినీవినగనే ఏమండోయి, మాఅమ్మా
యిఊరు అడూరేనండీ నాకుకూడా ఒకటిక్కెట్టు
ఇవ్వండని రూపాయిచ్చేను ఆయనచేతికి. నాద
గ్గరరూపాయి తీసుకొను 0—9—6 డబ్బులు
నుఒకటిక్కెట్టును విసరేడు నా మొఖముమీద.
అతికోపముతో ఇంతలో బ్రిహ్మ రాక్షసివలె
వచ్చింది రకరకాలబండి ఏవిధంగా ఎక్కడమో
తెలియక అటూఇటూ తిరుగుచున్నాను. ఎక్క
వయ్యా బండి కదులుతుంది అన్నారు బండిలో
వారు, ఆమాటలు వినగానే చాలాకోపమువచ్చి
" బండి నేనెక్కేవరకూ ఎక్కడకు వెళతాద
య్యా. 0—6—6 డబ్బులు ఇచ్చానుకాదా"
అని గద్దించాను. వీళ్ళని తగలయ్యా నవ్వడం
మొదలుపెట్టారు. వారు నవ్వుతూఉంటే నాకు
కోపమువచ్చి వాళ్ళదగ్గరకు వెళ్ళాను అడుగుట
కు. ఇంతలో ఎవరో నన్ను పెట్టెలో పడేశారు
బస్తావలె. నాకర్మంకు ఏడుస్తూ సర్దుకొని బెంచీ
మీద కూర్చున్నాను. బండి ఏవిధంగా వెళుతుం
దోచూద్దామని, కిటికీనుండి క్రిందకు చూచాను.
బండిక్రింద నడుస్తుందో పైనవెళుతూందో అని
ఆశ్చర్యపడుతూ ఓఅరగంట చూచాను. ఇంత
లో ఒకాయన వచ్చి " ఏమండీ ఈకాకినాడస్టేష
న్ చాల ప్యాషన్‌గా ఉంటుంది" అన్నాడాయన
ఆమాట వినుటతోనే నేగబగబలేచి కంగారుతో
దిగాను ప్లాటుఫారం మీదకి. ఈకంగారులో దగ్గ
రనున్న మూట మరచిపోయాను బండిలో. తిరిగి
నెమ్మదిగా బండిలోపలికి యెక్కాను మూటతీసు
కొనుటకు. యింతలో బండి కూయ్‌అని కూతవే
సి కదులు తూంది. కంగారుతో దిగబోయి దుబ్బు
నపడ్డాను శిలందరువలె మొదలుపెట్టారు నవ్వులు
వారివైపు చూడక బైటకు పోయాను. కాని
మాఅమ్మాయి గృహము ఎక్కడో, బాలాజీ
చెరువుదగ్గర ఉందట. అందుకొరకై బయులుదే
రాను వెతుకుకొనుచు. పట్టణమంతా తిరగేసాను
కాని మాఅమ్మాయి గృహము కాన్పించలేదు.
ప్రాణం విసిగి ఒకాయన ఇంటరుగుమీద కూ
ర్చున్నాను. ఏదోపనుండి ఆయన బయటకు
వచ్చాడు ఆయింటిఆయన. అతనే మాఅల్లుడు.
అప్పుడు నేను నెమ్మదిగా మాఅల్లునితో లోప
లికి వెళ్ళాను. మాఅమ్మాయివచ్చి స్నానంకు
రమ్మంది స్నానంచేసి ఒకగదిలోనికి వెళ్ళాను
అక్కడేఉంది ఓతెల్లని కుక్క బల్లమీద. అరే
వీళ్ళుదుంపతెగ ఈకుక్కను బల్లమీ దెక్కించా
రాఅంటూ దగ్గరకు వెళ్ళాను. కుక్క మెదలదు
కదలదు. ఏంచెప్మా అంటూ, చేయివేయబోయా
టప్పటికి కుక్కమాయమై ఇనుపపెట్టె తయా
రయింది. చుట్టూదీపాలతో. ఆశ్చర్య మేసింది.
ఆకుక్క ఏమయిందోఅని. ఇంతలో మాఅల్లుడు
నవ్వుచూ, ఏమిటండీ అవిధంగా చూస్తున్నారు.

అని దానిరహస్యమంతా చెప్పేశాడు మాఅల్లుడు. భోజనంచేసి పరుపుమీదపరుండి పగలంతా పడిన కష్టాలన్ని జ్ఞాపకం తెచ్చుకొని, నాఅంతటమూర్ఖుడు ఈజగమందుండడని నొక్కి చెప్పగలను. ఇంతలో మాఅల్లుడు ఏవోకథలు చదువుచున్నాడు చాలా బాగున్నాయాకథలు. పిలచాను అల్లుణ్ణి "ఏమిటి నాయనా? ఆకథలు చాలాబాగున్నాయి అవి ఎవరువ్రాసినారు" అని అడిగాను. ఇవన్నియు నెరజాణ!!!! అన్నాడు.అబ్బాయీ! ఆగృహమెక్కడ"న్నాను. ఏంచేస్తుంటారా ఆమెతో నాకష్టాలన్ని చెప్పవలెనని అలాఅడిగేను. ఇకముందు ఈకాలపువారివలె ఉండవలెను గాని ఈవిధంగా ఉంటే నాబ్రతుకు నవ్వుల పాలవుతాది.

మాఅమ్మాయిని తీసుకొని వచ్చేశాను మాగ్రామానికి. తిన్నగా నాస్నేహితుని ఇంటికివెళ్లి నాప్రయాణం గురించి చెప్పాను అతనితో. అందుచేత అతని ద్వారా తెలియపర్చాను. నవయువనాలనగు నెరజాణకు ప్రయాణము.

—పి. సత్యనారాయణ పట్నాయక్.

---

## కార్మికుల కష్టాలు.

ఆధునిక కాలాన్ననుసరించి చూడ కర్మాగారములు దేశాభివృద్ధికి ఎక్కువగా పనికివచ్చుచున్నది ఇతర దేశములతో సరిపోల్చి చూచిన మనదేశమందలి కర్మాగారములు చాలతక్కువ. కాని వానివల్ల పీలగు అనర్థములు మనదేశములో చాలయెక్కువ.

నేడు భారతీయులస్థితి దుర్భరముగా నున్నది. వారియందు కార్మికుల స్థితి మరియు దుస్సహము. కర్మాగారాధికారులు చేయు దుర్న్యయములు రక్కసులను మరుపునకు దెచ్చుచున్నవి. పదిగంటలు పాటుపడినను నిరాధారనిర్ధన కార్మికసోదరుల కష్టములకు తగుడబ్బు యీయక వారిని దుఃఖపెట్టుచున్నారు. కర్మాగారముపై వచ్చుడబ్బు వారే గొనుచున్నారు కూలీలకు యీయవలసిన డబ్బు యీయక సంగ్రహించుచున్నారు. ఇట్లే గొప్పవారగుచున్నారు. దురాశాపీడితులగు కర్మాగారపు యజమానులు. ధనముందుచోట నిర్దయులుబత్వము ఉండుట వింతగాదు. కార్మికులును యజమానులును ఏకీభవించిన వారికి మేలు వారిపై ఆధారపడు కార్మికులకు మేలు? లంభియుకాని యుంట భార్యాపుత్రులు తినుటకు లేక మాడ కార్మికులే మనోవ్యథచేతను ఆహారవేమిచేతను కృశింప కర్మాగారమున వారు కష్టపడునదేమి, కార్మికులు బలిష్టులైన తమకు మేలని గ్రహింపవలసి యున్నది ధనమదాంధులగు యజమానులు.

ఇదిగాక తమ కర్మాగారములలో పాటుపడి బ్రతుక తలచిన అనాథపడుచులను పీడించుచున్నారు. సీత, సావిత్రి, దమయంతి మొదలగు పతివ్రతలను శ్రీరాముడు శ్రీకృష్ణుడు మొదలగు పురాణపు పురుషులనుకన్న పవిత్ర భారతమాతకు ఇది అప్రతిష్ట విచారదాయకము. ఇట్టిఘాతకులుండి ననేమి, ఊడిననేమి? వీరివలన పెక్కువిధముల దేశమునకు నష్టమేకాని మేలుకాదు. వీరు ధనవంతులగుట వలన దేశమునకు దానములవలనుగాని గార్మికుల పుత్రుల అభివృద్ధికి పనికివచ్చు అనాధ శరణాలయముల వలన గాని సహాయముచేసిరా? లేదు. వీరు మిక్కిలిభారతమాతకు నిజమైన పుత్రులగు కార్మికులచే పదూలమును చెరచు చెదపురుగులవలె చెరచుచున్నారు. కనుకనే Goldsmith "Ill fares the land to hasting ills a pray where wealth accunnsates and very decay" అన్నట్లు అవడానికి అవకాశముంది. కార్మికులకు

236